



చిన్న కుదుపుతో ఆగింది కారు.

వెనుక సీట్లో కూర్చుని జోగుతున్న నేను మెల్లగా కళ్ళు తెరిచి బయటికి చూశాను.

పెళ్లి పందిట్లో ఆగింది కారు. పందిట్లో ఆడుకొంటున్న పిల్లలు కారుని సమీపించి ఆశ్చర్యంగా చూడసాగారు. అరుగుమీద కూర్చున్న పెద్దలూ బంధు

---

**1981 చక్రపాణి ద్వితీయ అవార్డు పొందిన కథ**

ఫులా హడావిడిగా లేచాక.

"ఈ ఇల్లే సాబ్" డోర్ తీస్తూ అన్నాడు డ్రైవర్.

"వూఁ" మెల్లగా సర్దుకుని కారు దిగుతోంటే పినమావయ్య పరుగునొచ్చాడు.

"ప్రయాణం బాగా సాగింది కదా? ఒక్కరే వచ్చారు. అమ్మాయినీ పిల్లల్నీ కూడా తీసుకొస్తారని చూస్తున్నాం."

"పిల్లల చదువుకి ఇబ్బంది కలుగుతుందని రాలేదు"

"పోన్లెండి, మీరొచ్చేరు. మా కెంతో సంతోషంగా వుంది. రండి. ఒరేయ్ సాంబూ కార్లోని సూట్‌కేస్‌ని లోపల పెట్రా."

ఇంతలో ఓ కుర్రాడు చెంబుతో నీళ్ళు తెచ్చిచ్చాడు.

"బూటు తియ్యడం ఎందుకులెండి చేతులు కడుక్కోండి చాలు." ఓ పెద్దాయనన్నాడు.

చిన్నగా నవ్వుకుంటూ చేతులు కడుక్కొని మా పినమావయ్య అందిచ్చిన టవల్‌తో చేతులు తుడుచుకున్నాను.

అరుగుమీద వాల్చివున్న పడకకుర్చీని తన పైపంచతో తుడిచి "ఇలా కూర్చోండి. ఒరె ఇబ్బాయ్! మావయ్యగారికి టీ ఇమ్మను" అని కేకేశారు.

జేబులోని కర్చీఫ్‌తో మొఖం తుడుచుకుంటూ "ముహూర్తం ఎన్నింటికి మావయ్యా" అనడిగాను ఏమీ మాట్లాడక పోతే బావుండదని.

"రాత్రి 10-15 కి."

"అహా."

"ఇప్పుడే వస్తాను," అంటూ హడావుడిగా వెళ్ళిపోయాడాయన.

మా పినమావయ్యా నేనూ యించుమించు సమవయస్కులమే. లేకపోతే నాకన్నా ఒకటి రెండు సంవత్సరాలు పెద్దవాడేమో అంతే. నేను చదువుకొని ఉద్యోగమంటూ వూళ్ళు తిరిగి ప్రస్తుతం హైదరాబాదులో కమ్మర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్లో ఆఫీసర్‌గా పనిచేస్తున్నాను. మా పినమావయ్యేమో వ్యవసాయం చేస్తూ స్వగ్రామంలోనే వుండిపోయాడు. అంచేత నా హోదా దృష్ట్యా నా కెంతో గౌరవాన్నిస్తూ మన్నించి మాట్లాడుతూంటాడు.

ఏ శుభాశుభకార్యాలకో తప్ప మేం ఇటుకేసి రావటమే లేదసలు. తన కొడుకు పెళ్ళికి తప్పకుండా రావాలని మరీమరీ కోరడంతో ఓసారెళ్ళి అందర్నీ చూసినట్టూ వుంటుంది, మనగొప్ప అయినవాళ్ళందరికీ ప్రదర్శించినట్టూ వుంటుందనొచ్చాను.

"ఇప్పుడు మనం హైదరాబాదులోనే పనిచేస్తున్నామాండీ" ఓ పెద్దాయన చేతులు నలుపుకుంటూ వచ్చి అడిగాడు.

"అవునండీ" కిటికీల్లోంచీ తలుపు సందుల్లోంచీ నన్ను చూస్తోన్న ఆడవాళ్ళని చూసీచూడనట్టు చూస్తూ అన్నాను.

"ఆ మధ్య ఇల్లు కట్టారని విన్నాను"

"అవునండీ. హైదరాబాదులోనే ఓ డాబా కట్టించాను. దగ్గరదగ్గర లక్ష యాభై వేలయ్యింది"

"అబ్బా! మీరు ఆఫీసర్లు గనక సిమ్మెంటూ గట్రా సరసమైన ధరకి దొరుకుతాయి గనుక ఆ మాత్రంలో తెమిలింది గాని మాబోటివాళ్ళు కట్టాలంటే చులాగ్గా రెండు లక్షలయ్యేది. ఏమంటారు?"

అవునన్నట్టు తలాడించాను.

"మిమ్మల్ని లోపలికి రమ్మంటున్నారండి" ఓ పదిహేనేళ్ళ కుర్రాడొచ్చి అన్నాడు కంగారుపడుతూ.

వీళ్ళందరికీ నేను ఓ గొప్పవ్యక్తిలా కన్పిస్తున్నందుకూ వీళ్ళు నాకు రాచమర్యాదలు చేస్తున్నందుకూ సంతోషంతో నవ్వుతుని బూట్లు విడిచి అతని వెంట గదిలో కెళ్ళాను.

టెక్కు-టేబుల్‌మీద రెండు రకాల స్వీట్లూ హాటూ పెట్టి వున్నాయ్. పాత కాలంనాటి కుర్చీ కూడా వుంది.

అవి కొంచెంగా రుచిచూసేసరికి "అయ్యయ్యో అన్నీ అలాగే వుంచేశారు. పోనీ ఉప్మా చేయించమన్నారా" అన్నాడు సినమావయ్య.

"ఇంకేంవద్దు మావయ్యా"

టీ వచ్చింది. మెల్లగా చప్పరిస్తోంటే "అమ్మాయీ పిల్లలూ అంతా కులాసా



## స్వపరిచయం

నా పూర్తి పేరు చెలంకూరి వరహా నరసింహ ప్రసాద్. సుమారు 28 సం. క్రితం ప. గో. జిల్లా నర్సాపురం తాలూకా మల్లవరంలో పుట్టాను. బి. యస్సీ. చదివి ఇండియన్ బ్యాంక్‌లో ప్రవేశించి సి. ఎ., ఎల్. ఎల్. బి. పాసై ప్రస్తుతం కర్నూలు బ్రాంచిలో ఆఫీసరుగా పనిచేస్తున్నాను.

ఇంతవరకు సుమారు 65 కథలూ నవలలూ వివిధ వార, మాస పత్రికలలో ప్రచురింపబడ్డాయి. నాలుగు నవలలు పుస్తకరూపంలో వెలువడ్డాయి. చక్రవర్తి, విశ్వరచన, వంశీఆర్ట్సువారి కథల పోటీల్లోనూ విశాలాంధ్రవారి నవలల పోటీల్లోనూ బహుమతులొచ్చాయి. కొన్ని నాటికలు ప్రదర్శింపబడ్డాయి. కొన్ని కథలు కన్నడంలోకి అనువదింపబడ్డాయి. —సింహప్రసాద్

వాండీ" అనడిగిందాయన భార్య తలుపు చాటున నిలబడి.

"కులాసాయేనండి. అడిగినట్లు చెప్ప మంది."

"అమ్మాయీ పిల్లలూ వస్తారని ఎదురు చూస్తున్నానండి "

"తనూ రావాలనే సరదాపడింది. కాని పిల్లలకి శలవుల్లేక రాలేక పోయిందండి."

"అమ్మాయి కూడా వచ్చి ఆ కాస్సేపూ పెద్ద తరహాగా విలబడితే అందంగా వుండే దండి "

"దాన్దేముందిలెండి".

మరి మాట్లాడ లేదామె. బహుశా ఓ నిమిషం నిలబడి వెళ్ళిపోయుంటుంది.

"ప్రయాణంచేసి అలసివుంటారు. కాస్సేపు పడుంవాలుస్తారా" మా పిన మావయ్య అన్నాడు.

తలూపి "పెళ్ళికొడుకు కూడా కన్పించడేం" అన్నాను.

"స్నేహితుల్ని పిలవడాని కెళ్ళాడు. కాస్సేపట్లో వస్తాడు."

వాళ్ళకున్నది ఒకగ్గదే పడగ్గది. దానిని నాకు కేటాయించేశారు. నేను వద్దన్లేదు. లుంగీ కట్టుకుని పందిరిమంచం మీద పడుకున్నాను.

నాకు మెలుకువ వచ్చేసరికి ఇల్లంతా హడావిడిగా వుంది. లేచి కూర్చున్నానో లేదో ఓ కుర్రాడు జేరవేసిన తలుపుల్ని కొంచెంగా తోసి తల లోపలికిపెట్టి నన్ను చూసి తుర్రుమని పారిపోయాడు.

మరి రెండు నిముషాలకి మావయ్య పనికుర్రాడితో బకెట్టుతో నీళ్ళూ సబ్బూ టవలూ పట్టించుకొచ్చి "స్నానం చేసెయ్యండి సందులో. వేడినీళ్ళు బడలిక తగ్గుతుంది" అన్నాడు.

పెళ్ళి పనుల్లో తలమునకలవుతూ కూడా నా కెంతో ప్రాముఖ్యత నిస్తూ నా అవసరాలనన్నిట్నీ స్వయంగా చూస్తున్నందుకాయనమీదెంతో అభిమానం కలిగింది. అయినా ఆ సంగతి బయట పెట్టడం మన డిగ్నిటీకి లోపమని పూరుకుండిపోయాను.

స్నానం ముగించి మళ్ళీ టీ త్రాగి వీధిలో కొచ్చేసరికి "రండి రండి" అంటూ ఆహ్వానించాడు పెద్దలూ, బంధువులూ కూర్చున్నవాళ్ళల్లా లేచి నిలబడి.

ఓ కుర్చీలో కూర్చున్నాను. ఇంకా రెండు కుర్చీలున్నా వాటిమీదెవరూ కూర్చోలేదు, అంతా చాపలమీదా బరకలమీదా చతికిలబడ్డారు.

"నమస్కారమండీ" పెళ్ళికొడుకొచ్చి పలకరించాడు.

"ఏమోయ్- ప్రొద్దుట్నుంచీ ఎక్కడా అయిపులేవూ. చదువెలా సాగుతోంది?"

"బాగానే వుందండి".

"క్లాసు తెచ్చుకోవాలి మరి."

"అలాగేనండి."

"బాగా చదివి పాసైతే మీ బావగార్నీకు మంచి వుద్యోగం వేయించి నిన్ను పైకి

"తీసుకొస్తాండ్రా అబ్బాయ్" అన్నా డో బంధువు.

చిన్నగా మందహాసం చేసి వూరుకున్నాను.

పెళ్లికొడుకు కాళ్ళగోళ్ళు తీసే కార్యక్రమం అయ్యాకే బంధువులకీ వూళ్ళోవాళ్ళకీ భోజనాలొడ్డించారు నన్ను బంతిలో కూర్చోబెట్టకుండా గదిలో టేబుల్ మీల్స్ వడ్డించారు ప్రత్యేకంగా!

పెళ్లికి తరలివెళ్ళడానికి రెండెడ్ల బండిని సిద్ధంచేస్తోంటే "పెళ్లికొడుకు కూడా బండిమీదే వెళ్తాడా" అనడిగాను మావయ్యని.

"చిన్నకారు మాటాడదామని చూశాం గానీ చాలా అడిగారు. అందుకని "

"అయితే నా కార్లో వస్తాంలే"

"మీకార్లోనా. మీకు ఇబ్బందేమో.."

"నాకు ఇబ్బందేమిటీ. కార్లో కూర్చుంటాను గాని కాళ్ళుజాపి పడుకోను కదా" నవ్వుతూ అన్నాను

"మీ దెంత మంచి మనస్సు. అలాగే నండి" అంటూ వెళ్ళి మా మేనల్లుడు తన కార్లో పెళ్లికొడుకుని తీసుకెళ్తానంటున్నాడని గొప్పగా చాటింపేసి మరీ చెప్పేడందరికీ.

ఓ నలుగుర్ని నా కారెక్కమని చెప్పినా వినకుండా పెళ్లికొడుకునీ తోటి పెళ్లికొడుకునీ మాత్రం నా కారెక్కించాడు పినమావయ్య.

భీమవరం వెళ్ళాం పెళ్ళికి

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలుకి దగ్గర్లోని లాడ్జిలో విడిది నేర్పాటు చేశారు. విడిదిలో ప్రవేశించేసరికే నన్నూ నా పుల్‌సూటునీ చూసి ఆడపెళ్లివారు కంగారుపడి పెళ్లికొడుకు నేనేగాని నా గురించి ఆ వుత్తరక్షణంనుంచీ పెళ్లికొడుక్కన్నా ఎక్కువగా నాకు మర్యాదలు చెయ్యసాగారు!

పెళ్లి కార్యక్రమం మొదలవుతోందన్చెప్పి పినమావయ్య స్వయంగా నన్ను పిల్చుకెళ్ళాడు రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ హాలుకి. అప్పటికే నా గురించందరికీ తెలీడంతో అంతా నన్ను వి.ఐ.పి గా చూడసాగారు. ఆడవాళ్ళు కూడాచెవులు కొరుక్కోసాగారు.

కళ్యాణ మంటపానికి దగ్గరగా ఓ ప్రత్యేకమైన కుర్చీ వేశారు నాకోసం.

కూర్చున్నాను.

నాకు పెళ్లీడుకొచ్చిన అమ్మాయి వుందని ఒల తొటోలు బంధువుల్లోని పెళ్లికెదిగిన మగపిల్లలూ వారి తండ్రులూ ఎవరున్నా లేకపోయినా నా చుట్టూ తిరగసాగారు. నేను బాగా కట్నం ఇవ్వగలనని వాళ్ళకి తెలుసు గాని హైదరాబాదులో సెటిల్ అయిన ఏ డాక్టరుకో ఇంజనీరుకో మా అమ్మాయి నివ్వాలనుకుంటున్నామని పాపం వీళ్ళకి తెలీదు కదాని జాలిపడ్డాను.

ఆడపెళ్లివారి తాలూకతను గోల్డ్

స్పాట్ తెచ్చిచ్చాడు నాకు. అందరికీ ఇస్తున్నారు కాబోలనుకున్నాను. కాని నా ఒక్కడికే ఆ ఆతిథ్యం పరిమితమని వెంటనే తెలిసింది.

ఒకళ్ళిద్దరు తాము లైసెన్సులు కట్టాలనుకుంటున్నామనీ లైసెన్సు మొదలైన వ్యవహారాల్లో సాయం చెయ్యాలని అర్థించారు. ఇంకొకరు ఏసీటీవో తన మీద కేసుపెట్టాడనీ తప్పించి పుణ్యం కట్టుకోవాలనీ అడిగాడు కళ్ళనీళ్ళు పెట్టుకుని.

"అలాగే తప్పకుండా" అంటూ హామీ ఇవ్వక తప్పలేదు.

"నే న్చెప్పలేదూ మనవాడు మనవాడేననీ. ఎంతో సంపాదించినా పెద్ద హోదాలోవున్నా పిసరంత గర్వంకూడా లేదనుకో" అంటూ నా వెనుక చెప్పుకొంటోన్న మాటలకి నా భుజాలు రెండంగుళాలు పెరిగాయ్.

ఇంతలో ఎవరో కరపత్రాలు పంచారు. అవి మామూలు పత్రాలు కాదు. వధూవరుల్నాశీర్వదిస్తూ ఓ తెలుగు పండితుడు వ్రాసిన పంచపద్య రత్నాలు. చదివి బాగానే రాశాడను కొంటోంటే బహుశా అమాస్టారే కాబోలు మైకుదగ్గరి కెళ్ళాడు.


వధూవరులకి నూతన వస్త్రాలు బహూకరించి వాటిని కట్టుకుని రమ్మన్నారు పురోహితులు. ఈ విరామంలో మాస్టారు తను వ్రాసిన పద్యాన్ని స్వయంగా రాగయుక్తంగా చదివారు. కరపత్రంలోని అయిదు పద్యాలూ చదివేశాక ఓ చిన్న కాగితంమీద వ్రాసుకున్న మరో పద్యం కూడా చదివారు. అది విని దిగ్భ్రాంతుడనయ్యాను. జనమంతా నా వంకే చూస్తున్నారని నాకు తెలుసు.

భాగ్యనగరంలో వున్నతోద్యోగంలో వున్న నేను, కులశేఖరుడనైన నేను, ప్రముఖుల్లో కెల్ల ప్రముఖుడైన నేను, బంధుప్రేమ అధికంగా గల నేను, గర్వం లేశమాత్రమూ లేని నేనీ వివాహానికి ప్రత్యేకంగా వచ్చి నూతన దంపతుల్ని ఆశీర్వదిస్తోన్నందున వారికి నిజంగా కొండంత శుభం జరుగుతుందని ఆ పద్య భావం!

చెప్పొద్దూ - నా ఒళ్ళు ఒక రకమైన తీయని భావంతో పులకరించిపోయింది. పెదాలపై చిరునగవు మెరిసింది. మనస్సు నందనవనంలో పిల్లమొగ్గ లేసింది ఆనందం పట్టలేక.

వాళ్ళేదో పొగిడేస్తున్నందుకూ గొప్పగా మర్యాదలు చేస్తున్నందుకూ తను పూరికే పొంగిపోతున్నాడు గాని నిజానికి తను వీటన్నిటికీ అర్హుడే. ఆ కవి అన్నట్టు తను గొప్పవాడే. ముఖ్యాతి ముఖ్యుడే అంచేతే వీళ్ళంత గౌరవమిస్తున్నారు. ఇక్కడున్నవాళ్ళంతా మట్టిపిసికే సామాన్యులే. సామాన్య ఉద్యోగులే మరి!

ఇంత పెద్ద కుక్క మనకొద్దే అంటే విన్నావుగాదు




ఈ రకం భావన కలిగేసరికి నేనెంతో పెద్దవాడ్నైపోయినట్టూ జనమంతా ఎరుగుజ్జులైపోయినట్టూ కనిపించసాగింది నా కళ్ళకి!

ఆ కవిగారు నా దగ్గరికొచ్చి "నమస్కారం సార్. పద్యాలు వ్రాసిన తెలుగు పండితుడ్నండి పద్యాలెలావున్నాయి సార్." అనడిగాడు వొంగ త్త వినడానికి మెడచిచి మరీ.

"చాలా బాగా రాశారు"

"చాల్సార్. సామాన్యులు సవాలక్ష మంది మెచ్చుకుంటే ఏం లాభముంది? మీ లాంటి పెద్దలు ఒక్కరు మెచ్చుకుంటే చాలు మా ప్రతిభకి గుర్తింపు లభించినట్లే."

పెట్రోమాక్స్ లైట్‌లా వెలుగుతోందతని మొఖం. పూర్ ఫెలో!

కన్యాదాత వచ్చి తా బూళమూ అర్ధనూట పదహార్లూ ఇద్దరు శాలువా నాకిచ్చి ఆ కవిగారి కిచ్చేస్తున్నారు. ఇదా ను. తప్పట్లు మారుమ్రోగాయ్

పుత్రపౌత్రుల్తో భోగభాగ్యాలతో సుఖసంతోషాలతో తులతూగుమని ఆశీర్వదించి వెళ్ళిపోయాడతను

అంతకంతకీ నా స్టేటస్ పెరిగిపోతోంది నాకు తెలీకుండానే నాలో ఒక రకమైన రీవి చోటుచేసుకోసాగింది. కుర్చీలో స్టయిల్‌గా కూర్చుని గర్వంగా ఫీలవుతూ అందర్నీ కాస్త జాలిగా చూడసాగాను

తాళిబొట్టుని చేత్తో పట్టుకుని అక్షింతల్ని అందరికీ పంచాడు పురోహితుడు.

జీలకర్రా బెల్లం పెట్టించడానికి వరుణ్ని పైమనిగాడో బ్రాహ్మడు.

రెండో బ్రాహ్మడితో ఏదో చెప్పి మొదటాయన లేచి నా దగ్గరికి వొచ్చాడు.

"ముహూర్తానికింకా వ్యవధి వుందాండీ."

"వుందండీ. ఈలోగా చిన్న మాట మీకు నవివేద్దామని వొచ్చాను. తర్వాత మిమ్మల్ని కలుసుకోవడం కుదరక పోవచ్చు."

"ఏమండీ!"

"మా అబ్బాయి ఇంటర్ పాసయ్యాడండి. పైపు హయ్యరూ షార్ట్‌హేండ్ లోయరూ కూడా పాసయ్యాడు. హైదరాబాదులో మా కోడల్లుడిగారబ్బాయి ఏదో చిన్న వుద్యోగం చేస్తూ మా వాడ్ని వచ్చెయ్యి, వుద్యోగ ప్రయత్నాలు చేద్దామంటున్నాడు. సిఫారసు లేకపోతే చిన్న పనులు కూడా కాని రోజులు కదాని ఆలోచిస్తున్నామండి. తమరు కాస్త మాట సాయం చేస్తారంటే మావాడ్ని పంపించేస్తానండి."

మాటసాయం! ఎంత తేలిగ్గా అంటున్నాడు!

"పంపించండి చూద్దాం."

"మీరు మాటన్నారు అదే పదివేలు." నమస్కరించి ఏవో మంత్రాలు చదువుతూ మంటపంలోకెళ్ళి జీలకర్రా బెల్లం పెట్టించాడు వధూవరులచే ఒకరి తలమీద ఒకరిచేత.

తాళికట్టడం కూడా అయ్యింది. లేచి అక్షింతలువేసి చిన్నగా ఒళ్ళు విరుచుకుని హాలు బయటి వరండాలోకెళ్ళి త్రిబుల్ ఫైవ్ సిగరెట్టు వెలిగించాను.

నా కొద్దిదూరంలో వరండామీద నిలబడి కబుర్లుచెప్పుకొంటున్న యువకుల మాటల్లో నా ప్రసక్తి దొర్లేసరికి వులిక్కిపడి చెవులప్పగించాను.

"ఆయ నెవర్రా!"

"మన రాంబాబుకి బావ అవుతాళ్ళే. కమర్షియల్ టాక్సెస్ డిపార్ట్‌మెంట్లో పెద్ద ఆఫీసర్. రెండుచేతులా సంపాదిస్తున్నాళ్ళే."

నవ్వు.

"మామూలు సంపాదన కాదురా బాబూ, దేశాన్ని నిలువునా తినేస్తున్నాడు. అయిదారెకరాల పొలం కొన్నాడు. రెండు లక్షల ఖరీదు చేసే ఇల్లు కట్టాడు. బ్యాంకుల్లో ఎంతో ఉందిట. పిల్లలకి పెద్ద చదువులూ, పెళ్ళానికి నగలూనూ. గొప్పగా వెలుగుతున్నాళ్ళే గురుడు."

"ఈ వెలుగెన్నాళ్ళులే. పాపం పండే వరకే. పండేవరకూ కాయకూడా ఇలాగే మిడిసిపడుతుంది. పండేక దబుక్కున రాలిపడుతుంది. వీళ్ళూ అంతే. ఎప్పుడో ప్రభుత్వ దృష్టిలో పడతారు. అప్పుడు శ్రీమతే రామానుజాయన్నమః."

అంతా గట్టిగా నవ్వేశారు.

ఆ చల్లని వాతావరణంలోనూ ముచ్చెమటలు పోశాయి. వాళ్ళవంక చూళ్ళేకపోయాను. సిగరెట్ పారేసి తడబడుతూ హాల్లోకి నడిచాను.



"ఎక్కడికి వెళ్ళారు. మీకోసం చూస్తున్నాం ఇందాకట్నుంచి. పదండి లాడ్జిలో పడుకుందురు గాని."

పినమావయ్య మొఖంలోకి సూటిగా చూశాను. ఆయన్లో కల్మషం లేదు. ఆ మాటలు మనస్ఫూర్తిగా అంటున్నాడు.

వీళ్ళందరికీ తను లంచగొండినని తెలుసు చీకప్పురుగూ దేశద్రోహి లాంటి మాటలు తెలీకపోయినా ఆ బాపతేనని తెలుసు. అయినా వీళ్ళు - మరుగుజ్జులుగా తను చూసిన ఈ పల్లెటూరి వాళ్ళెంచేస్తున్నారు? తనలోని చెడుని

[illegible] కుండా వున్న గోరంతమంచినీ కొండంతలు చేస్తూ పొగుడుతున్నారు. గౌరవిస్తున్నారు. వాళ్ళు చిన్నవాళ్ళూ సామాన్యులూ గనుక అలా చేస్తున్నారనుకున్నాడు గాని వాళ్ళ గొప్ప మనస్సు గుర్తించలేకపోయాడు తను.

నిజానికి వాళ్ళముందు వారి నిస్స్వార్థ అభిమానాలముందు నిలబడగల అర్హతుందా తనికి?!

"ఏవిటాలోచిస్తున్నారు?"

"ఏంలేదు ఏంలేదు"

అప్రయత్నంగా కిటికీవైపు చూశాను నావంకే చూస్తున్నారు ఇందాకటి యువకులు.

నా తల భూమిలోకి కృంగిపోతోంటే చూపులు త్రిప్పేసుకున్నాను. ఆఖరికి మావయ్యవంక కూడా చూళ్ళేకపోతున్నాను. ఎందుకో నా తల వాలిపోతోంది. నా శరీరం కుచించుకుపోతోంది!

"వద్దొద్దు. వెళ్ళిపోతాను."

"ఇప్పుడా?"

"ఏం ఫర్లేదు. చిన్నకారే కదా" గేటు వైపు నడుస్తూ అన్నాను.

ఇంకొక్క క్షణంకూడా అక్కడ నిలబడగల శక్తి నాకులేదు. ఇంకెవరైనా నన్ను అందలం ఎక్కిస్తే భరించగల శక్తిలేదు నా గుండెకు.

"పోనీ తెల్లారేక బయల్దేరితే బావుందేది" నా వెనుకే వస్తూ అంటున్నాడు మావయ్య.

"ఇప్పుడే వెళ్తున్నారా?" ఎవరెవరో అడుగుతున్నారు.

తలొంచుకుని నడుస్తున్నాను.

వాళ్ళ మొఖాల్లోకి చూడగల శక్తి ఏకోశాన లేదు నాకు. వాళ్ళంతా ఎంతో పెద్దవాళ్ళలా గొప్పవాళ్ళగా కన్పిస్తున్నారు నా కళ్ళకి. వాళ్ళముందు నేను అల్పజీవిలా లిల్లీపుట్‌లా వున్నట్టనిపిస్తోంది

కారెక్కాను.

"అందర్నీ అడిగినట్టు చెప్పండి" మావయ్య అంటున్నాడు

తలూపాను. వంచిన తల ఎత్తకుండానే.

కారు కదిలింది.

నా వెనుక నన్ను చూసి యువకులంతా విరగబడి నవ్వుతున్నట్టు భ్రమ!

ఒళ్ళో తలపెట్టుకొని ఏడుదామన్నాను చిన్నపిల్లాళ్ళా!